నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వనపర్తి

గురువారం 16 నవంబర్ 2023 | THURSDAY, NOVEMBER 16, 2023 | WANAPARTHY | పేజీలు : 12 PAGES

త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన ఘట్టమైన నామినేషన్ల ఉపసంహరణ పర్వం ముగిసింది. బుధవారం నాటికి 31 మంది అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. దీంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 173 మంది బరిలో నిలిచారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 32 మంది, నాగర్‌కర్నూల్‌లో అత్యధికంగా 77 మంది, నారాయణపేటలో 18 మంది, జోగుళాంబ గద్వాలలో 33 మంది, వనపర్తి జిల్లాలో 13 మంది పోటీలో మిగిలారు. కల్వకుర్తి స్థానం నుంచి అత్యధికంగా 24 మంది పోటీలో ఉండగా.. పేట నుంచి ఏడుగురు మాత్రమే ఉన్నారు. ప్రక్రియ సజావుగా ముగిసిందని ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రకటించారు. ఐదు చోట్ల త్రిముఖ, ఏడు చోట్ల ముఖాముఖి పోరు కొనసాగనున్నది. మహబూబ్‌నగర్, కల్వకుర్తి, నారాయణపేట, మక్తల్ , కొల్లాపూర్ సెగ్మెంట్లలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ మధ్య ట్రయాలింగ్ పోటీ ఉండనుండగా.. మిగతా ఏడు నియోజకవర్గాల్లో నువ్వా.. నేనా అన్న రీతిలో ఉండనున్నది. అయితే ఇప్పటికే బీఆర్ఎస్ అభ్యర్థులు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. కారు స్పీడ్‌ను అందుకోలేక మిగతా పార్టీలు వెనుకబడిపోయాయి.

*- మహబూబ్‌నగర్, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

| నియోజకవర్గం | బరిలో ఉన్న అభ్యర్థులు |
|---|---|
| మహబూబ్‌నగర్ | 15 |
| జడ్చర్ల | 15 |
| దేవరకద్ర | 12 |
| నాగర్‌కర్నూల్ | 15 |
| కల్వకుర్తి | 24 |
| అచ్చంపేట | 14 |
| కొల్లాపూర్ | 14 |
| నారాయణపేట | 07 |
| మక్తల్ | 11 |
| గద్వాల | 20 |
| అలంపూర్ | 13 |
| వనపర్తి | 13 |
| **మొత్తం** | **173** |



ఇరువర్గాలతో మాట్లాడుతున్న పోలీసులు

- ముగిసిన నామినేషన్ల పర్వం
- 31 మంది అభ్యర్థుల ఉపసంహరణ
- 12 నియోజకవర్గాల్లో పోటాపోటీ
- కాంగ్రెస్, బీజేపీకి రెబల్స్ బెడద



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వనపర్తి రిటర్నింగ్ అధికారి తిరుపతిరావు

# 173 మంది రేసులో..

- ఐదు చోట్ల త్రిముఖ పోరు
- ఏడు చోట్ల ముఖాముఖి
- ఇండిపెండెంట్ అభ్యర్థులను పట్టించుకోలే..
- జడ్చర్ల బరిలో ట్రాన్స్‌జెండర్
- ఇక ప్రచారంపై అభ్యర్థుల దృష్టి



వివరాలు 9లో..

## కాంగ్రెస్ నేతల.. అసత్య ప్రచారం

- పీయూ విద్యార్థుల మాటున ఫేక్ కరపత్రాల పంపిణీ
- కూలి డబ్బులు చెల్లించి రంగంలోకి దింపిన హస్తం పార్టీ నేతలు
- బీఆర్ఎస్ నేతల అడ్డగింపుతో వెలుగులోకి..
- ఇరువర్గాల మధ్య తోపులాట

వివరాలు 9లో..



పెద్దమందడి మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

12

## సర్కారుకు అండగా నిలవాలి

- మాయమాటలు నమ్మితే గోస పడుతాం
- రాష్ట్రంలో చేసుకున్నోళ్లకు చేసుకున్నంత పని
- వ్యవసాయాన్ని నిలబెట్టిన ఘతన కేసీఆర్‌దే..
- ఆంధ్రా కంటే మన పల్లెలు బాగున్నాయని కితాబు
- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- పెద్దమందడి మండలంలో ఎన్నికల ప్రచారం

'బతుకు దెరువు కల్పించిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా నిలబడాలి.. రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలి.. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాయమాటలు నమ్మితే గోస పడుతాం.. గతంలో ఇక్కడ పనులు లేక ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లేవారు.. కానీ నేడు ఉపాధి అవకాశాలు పెరిగి చేసుకునోళ్లకు చేసుకున్నంత పనులు దొరుకుతున్నాయి. ఇతర ప్రాంతాల నుంచి వలస వస్తున్నారు.. వ్యవసాయాన్ని నిలబెట్టిన ఘనుడు సీఎం కేసీఆర్.. ఆంధ్రా పల్లెల కంటే తెలంగాణ పల్లెలు బాగున్నాయని ప్రజలు అంటున్నారు'.. అని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. బుధవారం పెద్దమందడి మండలంలోని పలు గ్రామాల్లో జోరుగా మంత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

- పెద్దమందడి, నవంబర్ 15

## వనపర్తి కారు అసెంబ్లీకి పోవాలె..

- ప్రతి ఇంటికీ వెళ్లి ప్రచారం నిర్వహించాలి
- మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి
- ముఖ్య కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం

12



శ్రీరంగాపూర్‌లో కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి



పెంట్లవెల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

## మరోమారు బీఆర్ఎస్‌ను ఆశీర్వదించండి

- ఐదుసార్లు అవకాశం ఇస్తే ఏం చేసారో జూపల్లిని నిలదీయండి
- కొల్లాపూర్ అభ్యర్థి, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

12